సీనియర్ జర్నలిస్టు కోల జనార్ధన్ సారధ్యంలో ...
TEL TEL/2014/58777
MUNNURUKAPU GLOBAL NETWORK
# మున్నూరుకాపు న్యూస్
శనివారం, 08 జూలై 2026


పటేల్స్
మ్యాట్రిమోని
తెలంగాణ
సెల్: 9949255000

## మున్నూరు కాపు సత్రం వేములవాడలో అదనపు గదుల ప్రారంభోత్సవ ఆహ్వానం

*కేంద్ర మంత్రి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు కోవ లక్ష్మణ్, వద్దిరాజు రవిచంద్ర, వి. హనుమంతరావు ఎమ్మెల్సీ సుంకరి రాజులను ఆహ్వానించిన డాక్టర్ కొండా దేవ పటేల్*










హైదరాబాద్ (మున్నూరు కాపు న్యూస్)

శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవనం వేములవాడలో అదనంగా నిర్మించిన నూతన గదుల ప్రారంభోత్సవం ఆగష్టు 23 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ తెలిపారు. ఉదయం శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు సత్ర భవన నిర్మాణములో రూము దాతలుగా సహకారం అందించిన భవననిర్మాణ రూము దాతలు, కుల సంఘం నాయకులు అందరకి ఆహ్వానం పత్రికలు ఇవ్వడం జరగుతుందని అయన అన్నారు. ఈ సందర్భంగా గతవారం రోజులు గా కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్,రాష్ట్ర దేవాదాయ శాఖ అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ మురళీధర్ రావు, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవి చంద్ర డాక్టర్ కోవా లక్ష్మణ్, మాజీ మంత్రివర్యులు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ శంభుపురి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు బీసీ కార్పొరేషన్ చైర్మన్ వి.హనుమంతరావు లతోపాటు ఇంకా ప్రముఖులకు ఆహ్వానాలు అందజేయడం జరిగిందని, మిగతా ప్రజాప్రతినిధులకు అధికారులకు దాతలకు ఆహ్వాన పత్రికలను అందజేయడం జరుగుతుందని డాక్టర్ కొండా దేవయ్య పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు కుల బాంధవులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## జన్మదిన శుభాకాంక్షలు



జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘాల నేత తపస్సు రాష్ట్ర అధ్యక్షులు మిత్రులు, శ్రేయోభిలాషి
**వోడ్నాల రాజశేఖర్ పటేల్**
గారికి హృదయపూర్వక..
**జన్మదిన శుభాకాంక్షలు**
కోల జనార్ధన్ పటేల్
(సీనియర్ జర్నలిస్ట్)
ఎడిటర్ అండ్ వ్యవస్థాపకులు
మున్నూరు కాపు మాసపత్రిక
పటేల్స్ మ్యాట్రిమోనీ తెలంగాణ
9866010868

పటేల్స్
మ్యాట్రిమోనీ
తెలంగాణ
9866010868